క్లుప్తంగా

31న వాహనాలకు వేలం

కోనేరుసెంటర్: వివిధ కేసులకు సంబంధించి సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 31వ తేదీన వేలం నిర్వహిస్తామని జిల్లా రవాణా శాఖాధికారి పి. సీతాపతిరావు తెలిపారు. కూచిపూడిలోని అంజనావతి పౌల్ట్రీలో వేలం నిర్వహిస్తామని చెప్పారు. ఆసక్తి గల వారు రూ. 2000లను చెల్లించి పాల్గొనవచ్చన్నారు. వాహనాలను పాడుకున్న వారు అదే రోజు జీఎస్టీతో కలిపి మిగిలిన సొమ్ము చెల్లించి వాహనాలు తీసుకువెళ్లాల్సి ఉంటుందన్నారు. ఒక గూడ్స్ క్యారేజీ, నాలుగు ఆటో రిక్షాలు, మరో మ్యాక్సీ క్యాబ్‌లకు వేలం జరుగుతుందని చెప్పారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఘంటసాల(అవనిగడ్డ): ఘంటసాల మండల పరిధిలోని మల్లంపల్లిలో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రహదారి పనులను ఎంపీటీసీ కొలుసు ఝాన్సీలక్ష్మీ శనివారం ప్రారంభించారు. డొక్కు నాగేశ్వరమ్మ ఇంటి నుంచి గొరిపర్తి నాగబాబు ఇంటి వరకు 95 మీటర్ల మేర ఈ రహదారిని నిర్మిస్తున్నారు.

వైఎస్సార్ బీమా అందజేత



మచిలీపట్నంటౌన్: 42వ డివిజన్‌కు చెందిన పెనుమత్స ఆదిలక్ష్మి ఈనెల 21వ తేదీన మృతి చెందింది. వైఎస్సార్ బీమా పథకం ద్వారా 24 గంటల్లోపే ఆదిలక్ష్మి కుటుంబ సభ్యులకు తక్షణ సాయంగా రూ. 10 వేలను కార్పొరేటర్ చీలి రుచిత శనివారం అందజేశారు. రుచిత మాట్లాడుతూ మిగిలిన రూ. 90 వేలు వారి ఖాతాలో జమ అవుతాయన్నారు. సచివాలయ అడ్మిన్ నాగకుమారి, సంక్షేమ, అభివృద్ధి కార్యదర్శి పుట్టి రత్నం, వలంటీర్ భాను పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ



మోపిదేవి: అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు జన్మదినం సందర్భంగా మోపిదేవి జెడ్పీ పాఠశాలలో హైస్కూల్ ప్లస్ ఇంటర్మీడియెట్ విద్యార్థినులకు నోట్ పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు గండు కృష్ణప్రసాద్ సమక్షంలో సింహాద్రి మదన్ ఆధ్వర్యంలో పుస్తకాలు అందజేశారు. సింహాద్రి చాణక్య, సింహాద్రి చైతన్య, సింహాద్రి చరణ్, సింహాద్రి రాజా రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాల వితరణ



నాగాయలంక: శాసన మండలి సభ్యుడు పర్చూరు అశోక్‌బాబు ఆర్థిక సౌజన్యంతో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థులకు రూ.23 వేల విలువైన క్రీడా పరికరాలను అందజేశారు. శనివారం జరిగిన పాఠశాల అసెంబ్లీ సమావేశంలో వీటిని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు పీవీఎస్ ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు గాజుల లక్ష్మీప్రసాద్, కోసూరు పూర్ణచంద్రరావు, ఉపాధ్యాయులు, పీఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు వెళ్లి ఓటర్ల సర్వే చేయాలి



గూడూరు: ఓటర్ల జాబితాలను పారదర్శకంగా రూపొందించేందుకు అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని పెడన నియోజకవర్గ ఎన్నికల అధికారి, ముడా వీసీ కె.రాజ్యలక్ష్మి ఆదేశించారు. గూడూరులో జరుగుతున్న ఓటర్ల సర్వేను శనివారం ఆమె పరిశీలించి మాట్లాడారు. బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో ప్రతి గడపకు వెళ్లి సర్వే చేయాలని చెప్పారు. ఎక్కడైనా ఒకే డోర్ నెంబర్‌తో ఎక్కువ ఓటర్లు ఉంటే పరిశీలించాలన్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. తహసీల్దార్ బీవీ ప్రసాద్, డీటీ వై.శివశంకర్, వీఆర్ఓ కరీముల్లా, బీఎల్ఓలు పాల్గొన్నారు.

రిక్షా కార్మికులకు వస్త్రాల పంపిణీ

నాగాయలంక: వైఎస్సార్‌సీపీ మండల శాఖ, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మద్ది చిన్నారి ఆధ్వర్యంలో గ్రామంలోని యాభై మంది రిక్షా కార్మికులకు శనివారం రాత్రి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు జన్మదినోత్సవం సందర్భంగా వీటిని ఎమ్మెల్యే తనయుడు సింహాద్రి వికాస్ చేతుల మీదుగా కార్మికులకు అందజేశారు. మండల కన్వీనర్ భోగాది వెంకట శేషగిరిరావు, పీఏసీఎస్ అధ్యక్షులు ముమ్మారెడ్డి వెంకట సాంబశివరావు, నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



కోడూరులో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి



బందరు 43వ డివిజన్‌లో మాట్లాడుతున్న పేర్ని కిట్టు

ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

కోడూరు: పేదల సంక్షేమానికి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం కోడూరు పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించారు. తహసీల్దార్ షేక్ లతీఫ్‌పాషా అధ్యక్షతన నిర్వహించిన సభలో రమేష్‌బాబు మాట్లాడారు. సర్టిఫికెట్ల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నేరుగా ఇళ్లకు అందిస్తున్నారని వివరించారు. పవన్ కల్యాణ్ చంద్రబాబుకు వలంటీర్‌గా పని చేస్తున్నాడని విమర్శించారు. కుల రాజకీయాలు చేసేందుకు పవన్ కల్యాణ్, చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని, వీటిని ప్రజలు తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో అన్నదాతలకు ఉపయోగపడేలా డ్రెయినేజీల పూడికతీత పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రతి ఎకరానికి సాగునీటిని అందిస్తామని తెలిపారు. దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీరవెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి, సర్పంచి వెన్నా షైనీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, కొండవీటి వీర వెంకట నారాయణరావు, ఎంపీటీసీలు బడే గంగాధరరావు, తిమ్మన నాంచారయ్య పాల్గొన్నారు.

జగనన్న చేసిన మేలులు గుర్తుంచుకోవాలి..

మచిలీపట్నంటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత నాలుగున్నరేళ్లుగా చేస్తున్న మేలులను ప్రతి కుటుంబం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. నగరంలోని 37, 38, 39, 40, 41, 42, 43, 44, 45 డివిజన్లలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని 40, 43 డివిజన్లలో జరిగిన సభల్లో పేర్ని కిట్టు మాట్లాడారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. పలు డివిజన్లలో లబ్ధిదారులకు ఆయా డివిజన్ల కార్పొరేటర్లు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. 38వ డివిజన్‌లో డివిజన్ ఇన్‌చార్జి శ్రీకాకోళపు నరసింహగుప్తా, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ శ్రీకాకోళపు రేణుకారాణి లబ్ధిదారులకు ధ్రువీకరణపత్రాలను అందజేశారు. కమిషనర్ జి. చంద్రయ్య, ఏసీపీ మల్లికార్జునరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఘంటసాలలో మాట్లాడుతున్న రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు

సీతనపల్లిలో..

కృత్తివెన్ను: మండల పరిధిలోని సీతనపల్లి పంచాయతీలో శనివారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. సర్పంచ్ కూనసాని సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 404 మంది అర్జీ దారులకు సర్టిఫికెట్లను అందజేశారు. వలంటీర్‌లకు సభలో ఉత్తమ సేవా పురస్కారాలలో భాగంగా శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెంకట్రాజు, జేసీఎస్ మండల కన్వీనర్ కె. బాపూజీ, ఎంపీడీఓ పిచ్చిబాబు, డీటీ శశికుమార్, పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో మరిన్ని సేవలు..

ఘంటసాల(అవనిగడ్డ): ప్రజలకు మరిన్ని సేవలను చేరువ చేసేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు అన్నారు. ఘంటసాల మండలం లంకపల్లిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 684 మందికి కడవకొల్లు చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. కడవకొల్లు మాట్లాడుతూ కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. డీసీఓ నాగేశ్వరనాయక్, ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావ్, జెడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, సచివాలయ మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, వైస్ ఎంపీపీ మాడెం నాగరాజు, సర్పంచ్ డి. విజయలక్ష్మీ, ఎంపీడీఓ కేవీ సుబ్బారావు నాయకులు పాల్గొన్నారు.

ఆర్‌టీసీకి జవసత్వాలు నింపిన వైఎస్సార్ కుటుంబం

మంత్రి జోగి రమేష్



ఆర్‌టీసీ బంకును ప్రారంభించిన మంత్రి జోగి రమేష్

బంటుమిల్లి: రాష్ట్రంలో ఆర్‌టీసీ మనుగడ ప్రశ్నార్థకంగా మారిన సమయంలో వైఎస్సార్ కుటుంబం ఆపన్న హస్తం అందించి ఆదుకున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ అన్నారు. స్థానిక ఆర్‌టీసీ బస్టాండ్ ఆవరణలో మచిలీపట్నం ఆర్‌టీసీ డిపో ఆధ్వర్యంలో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును మంత్రి జోగి రమేష్ శనివారం ప్రారంభించి మాట్లాడారు. 2004 సంవత్సరానికి ముందు ఆర్‌టీసీని ప్రైవేటుపరం చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం వేసిన ఎత్తుగడలను ఆర్‌టీసీ కార్మికులు ఎదుర్కొని పాదయాత్రలో ఉన్న దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వద్ద తమ గోడు వెళ్లబోసుకుంటే ఆయన అధికారంలోకి వచ్చి నిధులు కేటాయించి సంస్థను ఆదుకున్నారన్నారు. మరలా చంద్రబాబు పాలనలో సంస్థ, కార్మికులు ఇబ్బందుల్లో ఉంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సంస్థకు జీవం పోశారని వివరించారు. ఈ విధంగా ఆర్‌టీసీని ఇబ్బందుల్లో ఆదుకున్న ఘనత వైఎస్సార్ కుటుంబానికే దక్కిందని చెప్పారు. ఆర్‌టీసీ ఆధ్వర్యంలో జిల్లాలో బంటుమిల్లిలో మొదటి బంకు ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు. వినియోగదారులు నాణ్యమైన ఆయిల్స్‌ను ఉపయోగించుకుని సంస్థను ఆదుకోవాలని కోరారు. హెచ్‌పీ సంస్థ ప్రతినిధులు డీజీఎం ఆర్. అంబేడ్కర్, చీఫ్ రీజనల్ మేనేజర్ ఆదిత్య ఆనంద్, కార్పొరేషన్ సేల్స్ ఆఫీసర్ కెలిన్‌హితేష్, ఆర్‌టీసీ విజయవాడ రీజియన్ ఈడీ కె. గోపీనాథ్‌రెడ్డి, మచిలీపట్నం డీఎం పెద్దిరాజులు, సర్పంచ్ వి. కృష్ణవేణి, ఎంపీటీసీ ఎండి కమాల్‌బాషా, ఆర్‌టీసీ యూనియన్ల నాయకులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనకు నిరసనగా మానవహారం



బంటుమిల్లిలో మానవహారం నిర్వహించిన కాలేజీ విద్యార్థులు

బంటుమిల్లి: మణిపూర్ రాష్ట్రంలో జరిగిన అమానవీయ ఘటనను నిరసిస్తూ బంటుమిల్లిలో విద్యార్థులు శనివారం మానవహారం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ, మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు గ్రామంలో ర్యాలీ చేసి స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. మహిళా సంఘం నాయకులు మాట్లాడుతూ మహిళల కోసం ఎన్ని చట్టాలు చేసినా దేశంలో మహిళలకు రక్షణ లేదనడానికి మణిపూర్ ఘటన నిదర్శనమన్నారు. సుప్రీంకోర్టు కల్పించుకునే వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో చలనం రాలేదని వారు విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం, ఐద్వా, రైతు సంఘం, ఎస్ఎఫ్ఐ నాయకులు జి. నాగేశ్వరరావు, ఎం. పద్మ, సర్పంచ్ బి. మంగమ్మ, అజయ్‌ఘోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి..

మచిలీపట్నంటౌన్: మణిపూర్ ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనను నిరసిస్తూ లక్ష్మీటాకీస్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి కొడాలి సుజాత, సభ్యులు బూర భవానీ, చీకటి సుజాత, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ రాజేష్, సీపీఎం నాయకులు కొడాలి శర్మ, బూర సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఘనంగా సింహాద్రి జన్మదిన వేడుకలు



కోడూరులో 60 కిలోల కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు



అవనిగడ్డలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

కోడూరు: అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు జన్మదిన వేడుకలను మండల వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. 60 కిలోల భారీ బర్త్‌డే కేక్‌ను పార్టీ శ్రేణులతో కలిసి రమేష్‌బాబు కట్ చేశారు. నాయకులు, అభిమానులు రమేష్‌బాబుకు బొకేలు, పుస్తకాలను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోడూరు పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న 15 మంది పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను రమేష్‌బాబు చేతుల మీదుగా అందించారు. దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీరవెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, మండల కన్వీనర్ పరిశె మాధవరావు పాల్గొన్నారు.

మోపిదేవి: మోపిదేవి ప్రధాన సెంటర్‌లో కేక్ కట్‌చేసి ఎమ్మెల్యే సింహాద్రికి శుభాకాంక్షలు తెలిపారు. సచివాలయ మండల కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరావు, సర్పంచ్ గరికిపాటి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సనకా వెంకట రాజేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లి: స్థానిక ప్రధాన కూడలిలో ఎమ్మెల్యే రమేష్ బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఏపీ ఉర్దూ అకాడమీ పాలక మండలి డైరెక్టర్ షేక్ దిల్‌షాద్ నజరానా, సీనియర్ నాయకులు మోపిదేవి ద్వారకానాథ్, పీఏసీఎస్ చైర్మన్లు పాగోలు నాగ సీతారామారావు, శీరం వెంకట సత్యనారాయణ, ఎంపీటీసీ నూకల వెంకటేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ మోతుకూరి ఏడుకొండలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ అభిమాని చల్లా చక్రధర్ (చిన్నూ) రక్తదానం చేశాడు. మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న దివ్యాంగ మహిళ వెంకటేశ్వరమ్మకు రక్తం అత్యవసరం అని తెలుసుకుని చిన్నూ మచిలీపట్నం వెళ్లి రక్తదానం చేశాడు.

రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ

అవనిగడ్డ: ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు జన్మదిన వేడుకలను శనివారం దివిసీమలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద అవనిగడ్డ సర్పంచ్ గొరుముచ్చు, ఈఓ తోట శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన 65 కిలోల కేక్‌ని ఎమ్మెల్యే సింహాద్రి కట్ చేసి పంపిణీ చేశారు. ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, వైఎస్సార్ సీపీ యువనేత సింహాద్రి వికాస్, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, డీఎస్పీ మురళీధర్‌తో పాటు ఆరు మండలాలకు చెందిన పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ మండల పార్టీ కన్వీనర్లు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. లంకమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ అన్నవరెడ్డి రాందాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన అవసరం

న్యాయమూర్తి కేవీ రామకృష్ణయ్య



చిలకలపూడి(మచిలీపట్నం): పోక్సో చట్టంపై మహిళలు, బాలికలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కేవీ రామకృష్ణయ్య అన్నారు. జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్‌లో పోక్సో చట్టంపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ పోక్సో చట్టం ద్వారా బాధితులు ఏ విధంగా నష్టపరిహారం పొందాలో వివరించారు. పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదైతే కోర్టు ద్వారానే బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. చట్టం పరిధిలోకి రాని వారు న్యాయసేవాధికార సంస్థకు దరఖాస్తు చేసుకుంటే పూర్వాపరాలు పరిశీలించి నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ రామకృష్ణ, మచిలీపట్నం డీవైఈఓ యూవీ సుబ్బారావు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీలి ముసలయ్య పాల్గొన్నారు.

వృద్ధులకు నేత్ర వైద్య పరీక్షలు



కోనేరుసెంటర్: బందరు మండలం ఎస్ గొల్లపాలెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. 60 సంవత్సరాలు నిండిన సుమారు 61 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 15 మంది వృద్ధులకు కళ్లజోళ్లు అవసరమవుతాయని గుర్తించారు. ఒక వృద్ధుడిని కంటి ఆపరేషన్ నిమిత్తం మచిలీపట్నం సర్వజన ఆస్పత్రికి సిఫార్సు చేశారు. కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గీతాబాయి సందర్శించారు. ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చిన్నాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి లుక్కా కిరణ్‌బేడీ, ఎంపీహెచ్ఈఓ పీవీ పరమేశ్వరరావు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి

పేర్ని కిట్టు



స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న పేర్ని కిట్టు

కోనేరుసెంటర్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరిందని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కిట్టు అన్నారు. నెలకుర్రు గ్రామంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పేర్ని కిట్టు ఇంటింటికీ వెళ్లి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, విద్యుత్, తాగునీటి సరఫరా, సచివాలయ సేవలపై ఆరా తీశారు. కిట్టు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రజల కోసమేనని, వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని చెప్పారు. అర్హత ఉండీ ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ ఇన్‌చార్జి బావిశెట్టి సురేంద్ర, మాజీ ఎంపీటీసీ బొమ్మసాని వెంకటేశ్వరరావు, బండికోట రాజగోపాల్, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు చర్యలు

వసతి గృహాలు, విద్యాసంస్థల్లో రక్షణ చర్యలపై పోలీసుల ఆరా

కోనేరుసెంటర్: జిల్లా ఎస్పీ పి. జాషువా ఆదేశాల మేరకు పోలీసులు శనివారం జిల్లాలోని వసతి గృహాలు, విద్యా సంస్థలను సందర్శించారు. వసతి గృహాలు, విద్యాసంస్థల్లో బాలికల రక్షణకు అవసరమైన వసతులు ఉన్నదీ, లేనిదీ పరిశీలించారు. ప్రతి విద్యా సంస్థ, వసతిగృహం వద్ద నోటీసు బోర్డుల్లో సంబంధిత ఎస్‌హెచ్‌ఓ (స్టేషన్ హౌస్ ఆఫీసర్) ఫోన్ నంబర్ ఏర్పాటు చేయించారు. విద్యార్థినులకు ఏదైనా ఆపద వస్తే సంబంధిత ఎస్‌హెచ్‌ఓ ఫోన్ నంబర్‌కు డయల్ చేయాలని విద్యార్థినులకు అర్థమయ్యేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ దిశ యాప్‌ను తమ ఫోన్లలో ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. వసతి గృహాలు, విద్యాసంస్థల వద్ద అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుంటే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. విద్యా సంస్థలను సందర్శించిన అధికారులు ఆయా సంస్థల వద్ద విద్యార్థినుల రక్షణకు అవసరమైన విద్యుత్ సరఫరా, విద్యా సంస్థల చుట్టూ ప్రహరీలు, వాచ్‌మెన్‌లతో పాటు అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమేరాలు తప్పనిసరిగా ఉండాలని, వసతి గృహాలు, విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు.

ఎస్పీ జాషువా సమీక్ష..

జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమానికి సంబంధించి ఎస్పీ జాషువా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల భద్రతకు సంబంధించి పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. అందులో భాగంగా జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు, వసతి గృహాలను సందర్శించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఏమైనా లోపాలు ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి బాలికల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మహిళలు, బాలికల భద్రత కోసం అవసరమైతే ప్రత్యేక టీంలను ఏర్పాటు చేస్తామన్నారు.

లారీ ఢీకొని విద్యార్థులకు గాయాలు

కోనేరుసెంటర్: లారీ ఢీ కొనడంతో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. బందరు రూరల్ ఎస్ఐ చాణక్య తెలిపిన వివరాల ప్రకారం .. బంటుమిల్లి మండలానికి చెందిన చలపాటి వినయ్‌కుమార్, కన్నంరెడ్డి వీరేంద్ర స్నేహితులు. వీరు మచిలీపట్నంలోని కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. శనివారం వీరు కళాశాల నుంచి బైక్‌పై ఇంటికి బయలుదేరారు. హర్ష కళాశాల సమీపంలోని జంక్షన్ వద్దకు రాగానే పెడన నుంచి చల్లపల్లి వైపు వెళుతున్న లారీ ఢీ కొట్టింది. వినయ్‌కుమార్ తలకు బలమైన గాయమైంది. వీరేంద్రకు స్వల్ప గాయాలయ్యాయి. బాధితులను మచిలీపట్నం సర్వజన ఆస్పత్రికి తరలించారు. వినయ్‌కుమార్ పరిస్థితి విషమించడంతో విజయవాడకు తరలించారు.

ప్రకటన

[illegible]

పన్ను బకాయి వసూళ్లను వేగవంతం చేయండి

మున్సిపల్ చైర్‌పర్సన్ నాగకుమారి



సిబ్బందితో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ నాగకుమారి

పెడన: పట్టణంలోని ఇంటి పన్ను తో పాటు ఖాళీ స్థలాలు, నీటి పన్ను మొండి బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని పెడన మునిసిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో ఆమె సచివాలయ అడ్మిన్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పట్టణంలో ఇంటి పన్నులతో పాటు కుళాయిల నీటి పన్ను మొండి బకాయిల వివరాలను చైర్‌పర్సన్ మునిసిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టణ వ్యాప్తంగా నీటి పన్ను బకాయిలు సుమారు రూ. 38 లక్షల ఉన్నట్లు మున్సిపల్ ఆర్ఐ పామర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని సచివాలయ సిబ్బంది నీటి పన్ను మొండి బకాయిలను వేగవంతంగా వసూలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం నుంచి సచివాలయ సిబ్బంది బాధ్యత వహించి ఇంటింటికి వెళ్లి నీటి పన్ను వసూళ్ల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ మహేంద్రతోపాటు మునిసిపల్ ఆర్ఐ వెంకటేశ్వరరావు వసూళ్లపై ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. కౌన్సిలర్ కటకం ప్రసాద్ మున్సిపల్ అధికారులు, సచివాలయాల అడ్మిన్లు పాల్గొన్నారు.

పంటల సంరక్షణపై రైతులకు అవగాహన



చినపాండ్రాకలో క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న ఏఓ, రైతులు

కృత్తివెన్ను: పొలంబడి ద్వారా ఆరోగ్యకరమైన పంటల పెంపకం, నిరంతర క్షేత్రస్థాయి సందర్శన, పొలం పరిసరాలపై విశ్లేషణ, మిత్ర పురుగుల సంరక్షణతో పాటు స్వయం నిర్ణయం తీసుకునేలా రైతులకు అవగాహన కల్పిస్తామని వ్యవసాయశాఖాధికారి జెన్నీ అన్నారు. చినపాండ్రాకలో పొలంబడి కార్యక్రమం శనివారం నిర్వహించారు. పొలంబడి కార్యక్రమానికి ఈ గ్రామం ఎంపికైందని ఆమె చెప్పారు. దీనిలో భాగంగా 30 మంది రైతులను ఎంపిక చేసి 5 గ్రూపులుగా విభజించి క్రమం తప్పకుండా 14 వారాలపాటు ఈ కార్యక్రమాన్ని పొలం వద్ద జరుపుతామన్నారు. దీని ద్వారా రైతులకు వ్యవసాయంపై పూర్తి అవగాహన కలగడంతో పాటు, లాభదాయకమైన ఫలసాయం పొందగలుగుతారని వివరించారు. వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

అర్జీలకు సత్వర పరిష్కారం

తహసీల్దార్ బీవీ ప్రసాద్

గూడూరు: జగనన్నకు చెబుదాం ద్వారా వస్తున్న వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని గూడూరు తహసీల్దార్ బీవీ ప్రసాద్ కోరారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీడీఓ డి.సుబ్బారావు, ఎస్ఐ వి.వెంకటేష్, వివిధ శాఖల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ అర్జీ దారులకు సంతృప్తికరమైన పరిష్కారం చూపేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న అర్జీలపై సమీక్షించారు.

పారదర్శకంగా ఓటర్ల సర్వే

పెడన: బీఎల్ఓలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల సర్వే చేయాలని పెడన నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె. రాజ్యలక్ష్మి అన్నారు. రైల్వే స్టేషన్ సమీపంలో పోలింగ్ స్టేషన్ 123 లోని సమగ్ర ఓటరు సర్వేను శనివారం ఆమె పరిశీలించారు. సర్వే లో ఇబ్బందులు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాల్సిందిగా ఆమె సూచించారు. బీఎల్ఓలు తమ పరిధిలోని ఓటరు జాబితాలను పరిశీలిస్తూ సదరు ఓటరు ఆ చిరునామాలో ఉన్నదీ, లేనిదీ సరిచూసుకోవాలని చెప్పారు. తహసీల్దార్ మధుసూదనరావు, సీనియర్ అసిస్టెంట్ సుందరం తదితరులు పాల్గొన్నారు.